బేస్‌బాల్ ఆసియాకప్‌కు సౌమ్య

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), మార్చి 26: అక్బర్‌పేట-భూంపల్లి మండలం జంగపల్లికి చెందిన పోసాన్‌పల్లి కవితా-ప్రతాప్‌రెడ్డి రెడ్డి దంపతుల కూతురు పోసాన్‌పల్లి సౌమ్య బేస్‌బాల్ ఆసియాకప్‌కు ఎంపికైంది.ఏప్రిల్ 2న థాయ్‌లాండ్‌కు చేరుకున్న అనంతరం 3 నుంచి 18వ తేదీ వరకు బేస్‌బాల్ శిక్షణ క్యాంపులో పాల్గొనున్నది. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి క్రీడాకారిని సౌమ్య కలిసింది. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జంగపల్లి మాజీ సర్పంచ్ కంచం యాదగిరి, బీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు ప్రతాప్‌రెడ్డి, నాయకులు సిధారెడ్డి, భిక్షపతి ఉన్నారు.

సౌమ్యను అభినందిస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

రామలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న బక్కి వెంకటయ్య

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

దుబ్బాక, మార్చి 26: కూడవెల్లి రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంటకయ్య తెలిపారు. బుధవారం దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్ పేట-భూంపల్లి మండలం కూడవెల్లి రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి ఆలయ ఆవరణలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ. 40లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు. అనంతరం ఆలయంలో వెంకటయ్యను ఆలయ అర్చకులు, బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ దుబ్బాక చైర్మన్ శేర్ల కైలాశ్, బీఆర్ ఎస్ నాయకులు జీడిపల్లి రవి, జెన్నారెడ్డి, చంద్రం, యాదవ్‌రెడ్డి పాల్గొన్నారు.

పల్లె ప్రగతితోనే గ్రామాల అభివృద్ధి

కొమురవెల్లి, మార్చి 26: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే పల్లె ప్రగతి ద్వారా గ్రామాల రూపురేఖలు మారాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బుడిగె గురువయ్యగౌడ్, ఎండీ అర్షద్, బచ్చల పరశురాములు, మకిలి కనకయ్య అన్నారు. బుధవారం మండలంలోని గురువన్నపేటలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంజూరు చేయించిన రూ.6లక్షల ఎన్ఆర్‌జీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బీఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. కేసీఆర్ పాలనలో గ్రామాల దశాదిశ మార్చేవిధంగా పల్లెప్రగతి ద్వారా గ్రామాల్లో సీసీరోడ్లు, వైకుంఠధామాలు, నర్సరీ, పల్లె పకృతి వనం, క్రీడా ప్రాంగణంతో పాటు ప్రతి గ్రామానికి ట్రాక్టర్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. కేసీఆర్ అడుగు జాడల్లోనే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. కార్యక్రమంలో సోషల్ మీడియా మండల కన్వీనర్ రమేశ్‌గౌడ్, సిద్ధులు, రైతుబంధు సమితి మాజీ సభ్యుడు సుధాకర్, నవీన్, కిషన్, సాయి, నర్సయ్య, కిష్టయ్య పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ పాలనలో గజ్వేల్ అభివృద్ధి శూన్యం

జగదేవపూర్, మార్చి 26: 17 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గజ్వేల్ అభివృద్ధి శూన్యమని కొండపోచమ్మ దేవాలయ కమిటీ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ మండల నాయకుడు కనకయ్య విమర్శించారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్‌ను 10 వేల కోట్లతో అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. గజ్వేల్ అభివృద్ధికి ఒక్క పైసా తీసుకురాని కాంగ్రెస్ నాయకులు కేసీఆర్‌ను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్న పథకాలు కూడా అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. రైతు భరోసా ద్వారా రూ.15 వేలు ఇస్తామని చెప్పి ఉన్న రైతుబంధును ఎగ్గొట్టిన రాబందులు కాంగ్రెస్ నాయకులు అని విమర్శించారు. కాళేశ్వరం ద్వారా లక్షల ఎకరాలకు నీరందించేందుకు అవకాశం ఉన్నా పరిపాలన చేతగాక సాగు నీరు విడుదల చేయక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అలయన్స్ క్లబ్‌కు అవార్డుల పంట

సిద్దిపేట టౌన్, మార్చి 26: ఉత్తమ సేవలందించిన సిద్దిపేట అలయన్స్ క్లబ్‌కు 11అవార్డులు వచ్చాయి. చెన్నైలో మూడు రోజుల పాటు అలయన్స్ క్లబ్ అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఉత్తమ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అత్మరాములు, ఉత్తమ గవర్నర్లుగా బాలచంద్రం, రామచంద్రం, బెస్ట్ సెక్రటరీగా గందె ఈశ్వర్ చరణ్‌కు 11అవార్డులు అందుకొని సిద్దిపేట అలయన్స్ క్లబ్ ఆదర్శంగా నిలిచింది. ఇటీవల అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ క్విజ్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నలుగురు విద్యార్థులు నగదు పురస్కారం అందుకున్నారు. కార్యక్రమంలో సోమవనజ, వకమార్, కృష్ణమూర్తి, సుజాత, సుజన, శోభారాణి, వెంకటలక్ష్మి, భారతమ్మ పాల్గొన్నారు.

అవార్డులు అందుకున్న సిద్దిపేట అలయన్స్ క్లబ్ సభ్యులు

వాహనదారులకు కౌన్సిలింగ్

సిద్దిపేట టౌన్, మార్చి 26: రాంగ్ సైడ్, రాష్ డ్రైవింగ్ ప్రమాదకరమని సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్,రాంగ్‌సైడ్, రాష్ డ్రైవింగ్, వితౌట్ నంబర్ ప్లేట్, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపుతూ, ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వాహనదారులకు బుధవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. వాహనదారులు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చన్నారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మూడోసారి అంగడి వేలం వాయిదా

హుస్నాబాద్‌టౌన్, మార్చి 26: మున్సిపల్ పశువుల అంగడి వేలం మూడోసారి వాయిదా పడింది. మున్సిపల్ కార్యాలయంలో పశువుల అంగడి వేలం బుధవారం నిర్వహించారు. అంగడి వేలం పాటను ఉదయం 11 గంటలకు ప్రారంభించాల్సి ఉండగా కాంట్రాక్టర్లు వేలం పాట సమావేశానికి రాకపోగా, అధికారుల విజ్ఞప్తి మేరకు 20 నిమిషాల తర్వాత కాంట్రాక్టర్లు చేరుకున్నారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో వేలంపాట రూ. కోటి 26లక్షల 25వేల 300తో ప్రారంభించారు. పలుమార్లు ఇదే ధర మున్సిపల్ సిబ్బంది వినిపించినప్పటికీ ఎవరూ స్పందించలేదు. దీంతో కమిషనర్ జోక్యం చేసుకొని వేలం పాటలో పాల్గొనాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కానీ వేలం ధరలు తగ్గించాలని గతంలోనే విజ్ఞప్తి చేశామని, అయినప్పటికీ వేలం ధర ఎందుకు తగ్గించరని కాంట్రాక్టర్లు ప్రశ్నించారు. ఉన్నతాధికారుల ఆదేశాలు, మున్సిపల్ నిబంధనల ప్రకారమే వేలం ధర పాడుతున్నామని కమిషనర్ మరోసారి కాంట్రాక్టర్లకు సూచించారు. వేలం ధరలు తగ్గించాలని మరోసారి కాంట్రాక్టర్లు విన్నవించారు. కానీ అధికారులు ససేమిరా అనడంతో తాము వేలం పాట బహిష్కరిస్తున్నట్లు కాంట్రాక్టర్లు స్పష్టం చేశారు. దీంతో వేలం పాట మూడోసారి వాయిదా వేస్తున్నట్లు అధికారులు వివరించారు. వేలంపాట మూడోసారి వాయిదా పడటంతో ఏప్రిల్‌లో ప్రారంభమయ్యే మొదటి శుక్రవారం అంగడి నిర్వహణ మున్సిపల్ సిబ్బందిపై పడనుంది. అంతకుముందు కాంట్రాక్టర్లు సమావేశమై అందరూ ఏకాభిప్రాయంతోనే ఉండాలని వేలం ధర తగ్గించే వరకు పాటలో ఎవరూ పాల్గొనవద్దని నిర్ణయించుకున్నారు. అంగడి వేలం తిరిగి నిర్వహించే విషయంపై ఉన్నతాధికారులకు నివేదిస్తామని కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్ విలేకరులకు తెలిపారు.

అంగడి వేలానికి హాజరైన కాంట్రాక్టర్లు

దరఖాస్తుల ఆహ్వానం

గజ్వేల్, మార్చి 26: ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉగాది 2025 పురస్కారాల ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు నారాయణ మాస్టారు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కవులు, కళాకారులు, వైద్యులు, రచయితలు, విద్యావంతులు, ఉపాధ్యాయులు, మేధావులు, సమాజ సేవకులు, ఆధ్యాత్మిక యోగా గురువులు, కార్మికులు, కర్షకులు, క్రీడాకారుల ప్రతిభ గుర్తించి వారికి పురస్కారాలు అందజేసి సన్మానించనున్నారు. ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13న హైదరాబాద్‌లో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆసక్తి కలిగినవారు దరఖాస్తులను ఈ నెల 31లోగా ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ, డోర్ నెంబర్ 1-20-164 గోకుల్‌నగర్, వెంకటాపూరం, పోస్టు తిరుమలగిరి, సికింద్రాబాద్-15కు పంపించాలని కోరారు.

విద్యార్థులకు అవగాహన

బెజ్జంకి, మార్చి 26: మహిళా రక్షణ చట్టాలు, షీటీం సేవలపై మండల కేంద్రంలోని ఎల్లంపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏఎస్సై కిషన్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ర్యాగింగ్, ఈవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, సైబర్ నేరాలు, నూతన చట్టాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, గుడ్ టచ్- బ్యాడ్ టచ్, మత్తు పదార్థాలు, సోషల్ మీడియాపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగీత, హెడ్‌కానిస్టేబుల్ కనకయ్య, కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, మమత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

- అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్
- దుబ్బాక మండలం రామక్కపేట బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సందర్శన

దుబ్బాక, మార్చి 26: ప్రభుత్వ గురుకుల, వసతిగృహాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్ సూచించారు. బుధవారం దుబ్బాక మండలం రామక్కపేటలో బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆమె సందర్శించారు. ఆయా తరగతుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం గురుకులంలో భోజనాన్ని పరిశీలించారు. బియ్యం బాగుండకపోవడంతో అన్నం ముద్దగా అవుతుందని సిబ్బంది ఆమెకు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బియ్యం బస్తాలు మార్చి వేయాలని, నాణ్యమైన బియ్యం బస్తాలు తిరిగి పంపించాలని డీఎస్‌వో తనూజకు సూచించారు. డార్మెటరీ భవనం శిథిలావస్థకు చేరడంతో పై పెచ్చులూడి ప్రమాదకరంగా మారిందని విద్యార్థులు తెలిపారు. డార్మెటరీ భవన నిర్మాణానికి రూ. కోటి నిధులు మంజూరయ్యాయని, వేసవి సెలవుల్లో నిర్మాణ పనులు చేపడుతామని ప్రిన్సిపాల్ శారద తెలిపారు. గురుకుల విద్యార్థులకు విద్యతో పాటు వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రిన్సిపాల్, సిబ్బందిని ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, తహసీల్దార్ సంజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామక్కపేటలోని బాలికల సాంఘిక సంక్షేమ గురుకులంలో భోజనం గురించి అడిగి తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్

కేసీఆర్, హరీశ్‌రావును విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదు

- ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, మార్చి 26: కేసీఆర్, హరీశ్‌రావును విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదని ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. దశాబ్దాల కాలం పాటు గజ్వేల్‌ను పాలించిన కాంగ్రెస్ నాయకులు ఈ నియోజకవర్గ అభివృద్ధికి చేసింది శూన్యమని విమర్శించారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో వేలాది కోట్ల రూపాయలు ఖర్చుచేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు కావాల్సిన ఉపాధి మార్గాలను కూడా కేసీఆర్ కల్పించారన్నారు. ఒకనాడు కరువుతో కనిపించే గజ్వేల్ నేడు అన్నపూర్ణగా మారిందంటే దానికి కారణం కేసీఆర్ దూరదృష్టి మాత్రమే అన్నారు. కేసీఆర్ పాలనలో మొదటి ఐదు సంవత్సరాల అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కూడా సాక్షం అని గతంలో అనేక సందర్భాల్లో కేసీఆర్ చేసిన అభివృద్ధిని పొగిడిన సందర్భాలను నర్సారెడ్డి మర్చిపోయి మాట్లాడటం సరైంది కాదన్నారు. నర్సారెడ్డి ఎమ్మెల్యేగా ఉండి గతంలో కాంగ్రెస్ నాయకులు మంత్రులుగా ఉండి కూడా చేయలేని అనేక సమస్యలకు కేసీఆర్ పరిష్కారం చూపారని గుర్తుచేశారు. పదేపదే మిగిలిన పనుల గురించి కేసీఆర్ మీద, హరీశ్‌రావు మీద మాట్లాడుతున్న మీరు ఈ 15నెలల కాలంలో వాటికి ప్రారంభించేందుకు ఎందుకు కృషి చేయలేదో చెప్పాలన్నారు. కేవలం ప్రజల్లో క్రెడిట్ కోసం కేసీఆర్‌ను విమర్శిస్తే సరిపోదని, కేసీఆర్ చేసిన దాంట్లో కనీసం పదోవంతు పనులను సాధించడానికి పనిచేయాలని హితవు పలికారు. బస్టాండ్, డబుల్ బెడ్ రూమ్, నిర్వాసితుల సమస్యల మీద పదేపదే మాట్లాడే మీరు ఆ సమస్యల పరిష్కారానికి మీరు చేసిన ప్రయత్నం ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్ మీద రాజకీయ విమర్శకోసం పాదయాత్ర నిర్వహించిన మీరు నడిచిన కిలోమీటరు దూరానికి కోటి రూపాయల నిధులు తీసుకొచ్చినా ప్రజలు సంతోషించేవారన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పాల రమేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ కొమురయ్య, సోషల్ మీడియా కన్వీనర్ శివకుమార్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, భాస్కర్, రామస్వామి యాదవ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

సిబ్బందికి మొండి చెయ్యి

చేర్యాల, మార్చి 26: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే ఫారాలను ఆన్‌లైన్ చేసిన కంప్యూటర్ ఆపరేటర్లకు ఇప్పటి వరకు డబ్బులు ఇవ్వకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని రోజుల పాటు ఆన్‌లైన్ ఫారాలను రాత్రి, పగలు అనే తేడా లేకుండా సిబ్బంది ఆన్‌లైన్ చేసినప్పుడు రెవెన్యూ అధికారులు వెంటనే డబ్బులు చెల్లిస్తామని చెప్పి ఇప్పుడు మొండి చెయ్యి చూపించడంతో వారు బుధవారం విలేకరులను ఆశ్రయించారు. ఉన్నతాధికారులు స్పందించి తమకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని కంప్యూటర్స్ ఆపరేటర్స్ శైలజ, ఎల్లమ్మ, రవీందర్, రాజు, రజని, పూర్ణిమ, భార్గవి, యాదగిరి, ప్రవీణ్, హరి, రాజేశ్, భాను, చందు, భార్గవ్, ప్రవళ్లిక, రమణ, చందు ప్రభు త్వాన్ని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు

బహుమతులు అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 26: మద్దూరు మండలం రేబర్తి ఉన్నత పాఠశాలలో భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలో ప్రథమ స్థానం శ్రీవల్లి, ద్వితీయ స్థానం సాగరిక, ఉపన్యాస పోటీలో ప్రథమ స్థానం మేఘన, ద్వితీయ స్థానంలో మంగ నిలిచారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్, ఇన్‌చార్జి హెచ్‌ఎం చంద్రభాను, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరానికి స్పందన

పీర్లపల్లిలో పశువుకు టీకా వేస్తున్న నరేందర్‌రెడ్డి, డాక్టర్ శ్వేత

జగదేవపూర్, మార్చి 26: మండలంలోని పీర్లపల్లిలో గజ్వేల్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేయగా..ఏఎంసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, పశువైద్యాధికారి డాక్టర్ శ్వేత, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరానికి స్పందన వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, స్థానిక నాయకులు రవీందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, మల్లేశం, రాము, హరినాథ్ పాల్గొన్నారు.

పంట మార్పిడితో చీడపీడల ఉధృతి తగ్గించవచ్చు

- జిల్లా వ్యవసాయాధికారి రాధిక

జగదేవ్‌పూర్: మొక్కజొన్నను పరిశీలిస్తున్న రాధిక

నర్సన్నపేటలో...

జగదేవపూర్ మార్చి 26: పంట మార్పిడి ద్వారా చీడపీడల ఉధృతి తగ్గించవచ్చని జిల్లా వ్యవసాయాధికారి రాధిక రైతులకు సూచించారు. బుధవారం జగదేవపూర్‌లో సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను క్షేత్రస్థాయిలో మండల వ్యవసాయాధికారి వసంతరావుతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాయితీపై రైతులకు మొక్కజొన్న విత్తనాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. రైతులు యాసంగిలో నీరుంటే పత్తి తీసిన తర్వాత మొక్కజొన్న పంటసాగు చేసుకోవాలని సూచించారు. పంట మార్పిడి వల్ల దిగుబడులు పెరుగుతాయన్నారు. ఏవో మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో మండలంలో 650 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగైందన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే మొక్కజొన్న సాగు పెరిగిందన్నారు. కార్యక్రమంలో ఏఈవో ఖలీల్, రైతులు అశోక్, గణేశ్, రాజు, బాబు పాల్గొన్నారు.

మర్కూక్, మార్చి 26: మండలంలోని నర్సన్నపేటలో సాగుచేస్తున్న మొక్కజొన్న పంటను బుధవారం జిల్లా వ్యవసాయాధికారి రాధిక పరిశీలించారు. జాతీయ ఆహార భద్రత మిషన్‌లో భాగంగా రైతులకు సబ్సిడీపై మొక్కజొన్న విత్తనాలు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. యాసంగిలో నీళ్లు ఉంటే మొక్కజొన్న సాగుచేసుకోవాలని సూచించారు. పంట మార్పిడి జరిగితే చీడపీడల ఉధృతి తగ్గుతుందన్నారు. ఎకరం వరి పండించే నీటితో ఐదెకరాల మొక్కజొన్న పండించవచ్చన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి విష్ణు, రైతులు పాల్గొన్నారు.

అయిలేని మోహన్‌రెడ్డి సేవలు మరువలేనివి

మోహన్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

హుస్నాబాద్‌టౌన్, మార్చి 26: ప్రజానాయకుడు అయిలేని మోహన్‌రెడ్డి 29వ వర్ధంతిని బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయిలేని మోహన్‌రెడ్డి సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శివయ్య, బీఆర్ఎస్ అధికార ప్రతినిధులు చంద్రయ్య, మల్లికార్జున్‌రెడ్డి, రమణారెడ్డి, రామచంద్రం, శంకర్‌రెడ్డి, వెంకటస్వామి, భూక్యా రాజునాయక్, వెర్సినాయక్, అరవింద్‌గౌడ్, మల్లారెడ్డి, కొమురయ్య పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న పవన్

గజ్వేల్, మార్చి 26: ప్రజ్ఞాపూర్ బస్టాండ్ వద్ద వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం డిపో మేనేజర్ పవన్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చలివేంద్రాలు ప్రజల దాహార్తిని తీర్చడానికి ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో శేఖర్, సత్యనారాయణ, భిక్షపతి, లక్ష్మయ్య, భద్రయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఆత్మ కమిటీ చైర్మన్

గజ్వేల్, మార్చి 26: గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్‌గా మద్దూరి మల్లారెడ్డి బాధ్యతలను బుధవారం ఐవోసీ కార్యాలయంలో స్వీకరించారు.కార్యక్రమంలో ఏడీఏ బాబునాయక్, ఏవో నాగరాజు, ఏఈవోలు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

మద్దూరు అంగడి వేలం

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 26: మద్దూరు మండల కేంద్రంలో వారంతపు సంత(అంగడి) నిర్వహణకు బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రత్యేకాధికారి రామ్మోహన్ అధ్యక్షతన ఎంపీవో వీరరాజు ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్వహించిన వేలంపాటలో గ్రామానికి చెందిన కొంరెల్లి కనకయ్య రూ.38500 వేలం పాట పాడి అంగడి నిర్వహణ హక్కులు పొందాడు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కారోబార్ మహేందర్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

సిద్దిపేట, మార్చి 26: 2024-25 ఆర్థిక సంవత్సరానికి సిద్దిపేట పట్టణ మున్సిపల్ పరిధిలోని ఆస్తి పన్ను వన్ టైం సెటిల్ మెంట్ కింద ప్రభుత్వం ఆస్తిపన్ను బకాయిపై 90శాతం రాయితీ అందిస్తున్నదని, సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఇప్పటికే 80 శాతం పన్ను వసూలు చేసినట్లు తెలిపారు. ఈనెల 31 వరకు 100 శాతం పన్ను వసూలు చేయడమే లక్ష్యంగా పురపాలక సిబ్బందికి సహకరించి పన్ను చెల్లించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సకాలంలో పన్ను చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

హుస్నాబాద్‌లో...

హుస్నాబాద్‌టౌన్, మార్చి 26: ఆస్తిపన్నుపై వడ్డీ రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ తాటి మల్లికార్జున్‌గౌడ్ కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆస్తి పన్ను బకాయిపై ఉన్న వడ్డీపై ప్రభుత్వం 90శాతం రాయితీ కల్పిస్తుందని వివరించారు. ఈనెల 31లోపు పన్ను చెల్లించి వడ్డీ రాయితీ పొందాలని కోరారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నకిలీ ఔషధాలు తయారు చేయడం లేదు

మర్కూక్, మార్చి 26: మండలంలోని కర్కపట్లలో ఉన్న జోడాస్ పరిశ్రమలో ఎలాంటి నకిలీ ఔషధాలు తయారు చేయడం లేదని కేంద్ర, రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్ విభాగం అధికారులు ధ్రువీకరించి నట్లు కంపెనీ హెచ్‌ఆర్ శ్రీకాంత్ తెలిపారు. బుధవారం పరిశ్రమలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత సంవత్సరం నవంబర్‌లో డ్రగ్స్ కంట్రోలర్ విభాగం అధికారులు పరిశ్రమపై దాడులు చేసి కొన్ని ఔషధాలు సీజ్ చేసినట్లు తెలిపారు. సీజ్ చేసిన ఔషధాలను నిర్ధారణ కోసం కేంద్ర, రాష్ట్ర డ్రగ్స్ కంట్రోలర్ పరిశోధన విభాగాలకు పంపించినట్లు తెలిపారు. వాటిలో ఎలాంటి నకిలీ ఔషధాలు లేవని నిర్ధారణ కావడంతో అధికారికంగా సంబంధిత అధికారులు ధ్రువీకరణ పత్రం ఇచ్చినట్లు తెలిపారు. సమావేశంలో కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

గజ్వేల్, మార్చి 26: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని క్రీడాజ్యోతి స్పోర్ట్స్ ఫౌండేషన్ చైర్మన్ హైదర్‌పటేల్ అన్నారు. బుధవారం గజ్వేల్ కేజీబీవీ పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం ఖో ఖో ఫోల్స్‌ను అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సభ్యులు విజయరేఖ, గోవర్ధన్‌రెడ్డి, నవీన్, నరేశ్‌కుమార్, కేజీబీవీ పీఈటీ జ్యోతి పాల్గొన్నారు.

కోటి తలంబ్రాల దీక్షల